# కుటుంబ శ్రద్ధాంజలి



పెళ్లినాటి (22-02-1973) ఫొటో
జననం : 10-03-1952 :: మరణం : 21-09-2012

యడ్లపాటి వి.యస్.ఆర్.యస్. తల్పశాయి
యడ్లపాటి సుధా అమృత్, శ్రీమతి రాజ్యలక్ష్మి, చి॥ ప్రణవి
యడ్లపాటి సిద్ధార్థ
శ్రీమతి అపర్ణ, భాగవతుల శ్రీహరిరావు
శ్రీమతి శ్రావణి, పి.బాలకృష్ణ, చి॥ రిషిక్

# యడ్లపాటి వారి కుటుంబం



అపర్ణ, శ్రావణి, సుధా అమృత్, తల్పశాయి, అనూరాధ, సిద్ధార్థ

సంపుటి : 12
సంచిక : 7
అక్టోబరు : 2012

239

పేజీలు : 100
వెల :
₹ 25/-

# రచన ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : మహిషాసుర మర్దనీ నమోనమః! :: చిత్రకారుడు : కరుణాకర్

చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

పెద్ద కథ :

సౌందరనందనం - 'శివాని' 24

ఆలస్యంగానైనా... ఆమని
- పి. కృపాకర్ 47

అహో ఆంధ్రభోజా!
- వసుంధర 52

కథాపీఠం కథ : ఓ కావ్య కథ
- తాడికొండ కె. శివకుమార శర్మ 57

కథాపీఠం కథ : ప్రొఫెసర్ మూర్తి
- కృష్ణ అక్కులు 63

కథాపీఠం కథ : ఎంతెంత దూరం
- బచ్చు రాంబాబు 70

అనగనగా ఒక మంచి ఆహ్లాదకర కథ :
గుండు కథ
- తంబు 85

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ
- వసుంధర 11

రామకాండం
- కవన శర్మ 41

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ - 239
నిర్వహణ : సుధామ 8

అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 78

సాహితీ వైద్యం - వసుంధర 79

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో .....**

**అనగనగా ఒక మంచి కథ :: కర్పూర కేళి : సోమంచి వినయ భూషణరావు**

**ఆహ్లాదకర కథ :: మన రాజధాని పోకడ : యం. యల్. పతి**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***




అత్తెసరు మార్కులతో బి.యస్‌సి., పాసయిన వారికి ఎమ్.యస్‌సి.,లో సీటు రావడం ఆంధ్రప్రదేశ్‌లో కుదరని కారణంగా సర్దార్ పటేల్ యూనివర్సిటీ(వల్లభ్ విద్యానగర్)లో ఎమ్.యస్‌సి.,(మాథ్స్) సీటు రావడం జరిగింది. 1969, జూలైలో అక్కడికి వెల్లడం, అప్పటికే మొదటి సెమిస్టర్ మొదలవడంతో అక్కడి హెడ్ వచ్చే ఏడు వస్తే తప్పక సీటు ఇస్తానని వాగ్దానం చేయడంతో చేసేదేంలేక తిరుగు ముఖం పట్టడం జరిగింది. ఒక రోజంతా ఖాళీగా ఉండడంతో అక్కడి మిత్రుని సలహా మేరకు 'ఆనంద్'లోని పాడిపరిశ్రమల కేంద్రం చూడడానికి వెల్లడం, ఉదయమే అక్కడ బారులుతీరిన రకరకాల వాహనాలలో పల్లెల నుంచి తెచ్చిన పాల బిందెలతో జనాలను చూసి అబ్బురపడడం జరిగింది. అప్పుడు దాని స్థాపకుడు 'కురియన్' అని తెలియదు. ఆయన గురించీ, ఆయన విస్తరించిన పాల సామ్రాజ్యం గురించీ ఆ తర్వాతెప్పుడో తెలియ వచ్చింది.

రాత్రికి కానీ రైలు లేని కారణంగా ఆ మధ్యాహ్నం అక్కడ 'అశీర్వాద్' అనే అత్యద్భుతమైన హిందీ సినిమా చూడ్డం జరిగింది. ఒక తండ్రీ కూతుళ్ల అనురాగాన్ని అత్యద్భుంగా ఆవిష్కరించిన హృషీకేశ్ ముఖర్జీ చిత్రరాజం అది. తండ్రి శివనాథ్ 'జోగీ ఠకూర్' చౌదరిగా అశోక్ కుమార్, డోలక్ బిజ్జుగా హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ అనన్యసామాన్యంగా నటించారు. డా॥ బిరేన్‌గా సంజీవ్ కుమార్, కూతురు బిట్టు-నీనాగా సుమిత సన్యాల్ పాత్రోచితంగా నటించారు.

అనిల్ ఘోష్ కథ-స్క్రీన్‌ప్లే సమకూర్చగా గుల్జార్ మాటలు, వసంత్ దేశాయ్ కమనీయమైన సంగీతాన్ని సమకూర్చారు.

'జీవన్‌సె లంబే హైన్ బంధూ...' - గుల్జార్ రాసిన గీతాన్ని మన్నాడే పాడాడు. వింటుంటే కళ్లు చెమ్మగిల్లకుండా ఉండవు. 'ఆవో బచోన్ ఖేల్ దిఖాయే... రేల్‌గాడీ...' - హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ రాసిన ఈ గీతాన్ని అశోక్ కుమార్ అత్యంత ఆహ్లాదకరంగా పాడడం మరో విశేషం!

ఈ చిత్రకథను చెప్పుకోడం కన్నా చిత్రాన్ని చూస్తేనే మనసు పరవశిస్తుంది. ఉత్తమ చిత్రం పురస్కారంతో పాటుగా అశోక్ కుమార్‌కి ఉత్తమ నటుడి అవార్డు లభించింది.

ఈ మధ్యనే 'కురియన్' కాలంచేశారన్న వార్త చదివినప్పుడు ఈ విశేషాలన్నీ గుర్తుకు వచ్చేయి.

**239**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన

'శ్రీరామరాజ్యం' పూర్తి స్క్రిప్టు గురించిన ప్రకటన చూసినప్పుడల్లా 'అయ్యో! అలనాటి 'మాయాబజార్' పూర్తి స్క్రిప్టు ఇలా లభ్యం అవుతే ఎంత బాగుండును?' అని అనిపిస్తు న్నది.

– డి.ఎస్.శంకర్ (వక్కలంక)

సెప్టెంబరు 'రచన' – 52వ పుట, రెండవ కాలం, క్రింది నుండి రెండవ పంక్తి :

'జాంబవంతుడనే జంబూక జాతి వీరు'డని వుంది.

'భల్లూక జాతి వీరు'డని కదా వుండాలి?

కలం జారింది కాబోలు!

– వి.ఎ.కె.రంగారావు (చెన్నయ్)

*(మీరు కరెక్ట్! జంబూకం అంటే నక్క కదా! పుస్తక రూపంలో రాబోతున్న 'రామకాండం'లో సరిచేసుకున్నాను. – కవన శర్మ)*

ఆగస్ట్ నెల 'రచన'లో వెలువడిన 'కట్టకడపటి కోరిక' చదివిన తరువాత నాకు ఒకింత ఆశ్చర్యం కలిగింది.

ఆఖరి పేరా అన్నింటినీ మించి తలతన్నే విధంగా ఉంది.

సదరు మంజులతగారి భర్త, తనకి తానుగానో, చపలత్వంతోనో ఆ పని చేయలేదట.

లిఫ్టులో ఒంటరిగా చిక్కిన అమ్మాయిని బలవంతంచేసి ఆమె చావుకు కారణం అయిన వ్యక్తిని భార్య మనస్ఫూర్తిగా క్షమించేస్తుంది. ఎందుకంటే అతను తాగిన మైకంలో ఉన్నాడు. ఈ లెక్కన తాగి కారు ఆక్సిడెంట్ చేసే వాళ్ళు కూడా క్షమార్హులే! ఎందుకంటే వాళ్ళు ఆ తప్పు చేయలేదు. తాగుడు మైకం వాళ్ళతో అలా చేయిస్తుంది.

కొడుక్కి తండ్రి మీద గౌరవభావం ఏర్పడుతుంది. నాన్నగారు చెప్పినట్లే నడచుకొని ఉత్తమ పౌరుడు అవుతానని అంటాడు. మంజులత భర్త ఫోటోకి రోజూ దీపారాధన చేస్తుంది. అంతే కాదు, భర్త కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఆ అమ్మాయి ఫోటో (వార్తా పత్రికలో వచ్చిన ఫోటో – ఎందుకంటే ఆమె ఫోటో వేరే విధంగా మంజులతకి దొరికే అవకాశం లేదు మరి)ని దేముడి పక్కన పెట్టి దీపారాధన చేసి మరీ వేడుకుంటుంది, 'తన భర్త చాలా మంచివాడు అని, అతని ఆత్మను శపించ వద్దు' అని.

దీనికి ఒక ఉపమానం వేరు – 'పాలు పొయ్యి మీద పెట్టి క్రింద మంట పెడితే పాలు పొంగి తీరతాయి. పొంగిన పాలదే తప్పు అని పాలకి శిక్ష విధించారు పాలకులు. అలా పొంగడానికి కారణం నిప్పే కదా? నిప్పుకి ఎందుకు శిక్ష వేయలేదు? నిప్పుకి శిక్ష అవసరం లేదనుకున్నారా?'

ఈ ఉపమానం ఎలా ఇక్కడ వర్తిస్తుందో నా మట్టి బుర్రకి అందడం లేదు. పాలు తానుగా పొయ్యి మీద కూర్చుని పొంగిపోదు కదా! ఎవరైనా గిన్నెలో పోసి పొయ్యి మీద పెట్టాలి. పాలు పొంగకుండా కాగే విధంగా చూసుకోవడం ఆ మనిషి భాధ్యత అని ఇన్ని రోజులుగా నేను అనుకుంటూ ఉన్నాను.

ఇంకో ప్రతిపాదన ఆ తండ్రి నుంచి – 'పెళ్లి చేసుకునే వరకు మగవాళ్ళంతా ప్రతి సంవత్సరం అయ్యప్ప దేముడి దీక్ష తీసుకుని శబరిమలైకి వెళ్లి మొక్కు తీర్చుకోవాలి. ఇది మగవాళ్ళని కంట్రోలులో పెట్టే వ్రతం. స్త్రీలు దైవస్వరూపులు. వాళ్ళని కట్టు బాట్లలో పెట్టేందుకు ఏ దీక్షలు అవసరం లేదు. ప్రకృతి సహ జంగానే వారు కట్టుబాట్లలో ఉన్నారు'

ఈ రకమైన రచనలు పాఠకులను పురోగతి వైపు తీసుకు వెళ్తాయని నేను అనుకోను.

– గౌరీ కృపానందన్ (tkgowri@gmail.com)

సెప్టెంబరు 'రచన' చదివాను. 'ఫంగస్' (సలీమ్) కథ చాలా బాగుంది. ఎఫ్.సి.ఐ. గోదాముల్లో నిత్యం ఎన్ని వేల టన్నుల ఆహార ధాన్యాలు ఎండకి ఎండీ, వానకు తడిసీ ముక్కిపోయి ఎవ్వరికీ ఉపయోగపడకుండా పోతున్నాయో అప్పుడప్పుడూ దినపత్రికల్లో వార్తలుగానో, వ్యాసాలుగానో ప్రచురించినప్పుడు మా గుండెల్లో కలుక్కుమంటుంది. బాధను అక్షర రూపంలోకి మార్చి ఒక చక్కని కథగా మలిచిన సలీంగారికి అభినందనలు!

'ఆద్యంతాల మధ్య అతను' కూడా బాగానే ఉంది (1961 కథ). డి.వెంకట్రామయ్యగారి 'అనుభవాలు' క్రమం తప్పకుండా చదువుతున్నాను. చాలా ఆసక్తికరంగా ఉండి ఎన్నో తెలియని విషయాలు

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్ధ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్ధ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. ఆగస్టు, 2012 'రచన'లో ప్రచురింపబడిన –* **ప్రియమైన శత్రువు : తాటిపాముల మృత్యుంజయుడు ; టార్గట్ : వై. రుక్మిణీదేవి** *; సెప్టెంబరు, 2012 'రచన'లో ప్రచురింపబడిన –* **జిమ్మడు : పాలకొల్లు రామలింగస్వామి** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

*– సంపాదకుడు*




తెలుస్తున్నాయి. 'అమెరికాకమ్మ కథను విస్మరించడం తగదు. ఇక ముందు ఇలా చెయ్యకండి.

వసుంధరగారి 'శత్రుదేవోభవ' పెద్ద గొప్పగా లేదు. వారి లాంటి లబ్ధప్రతిష్టుల నుండి ఇలాంటి సీదా కథనం – ప్చ్ – ఏమీ బాగా లేదు.

మిగిలిన కథలు కూడా ఓ మాదిరిగా ఉన్నాయి.

– కె.యస్. కుమార్ (హైదరాబాదు)

సెప్టెంబరు 'రచన' విఘ్ననాయకుడి ముఖచిత్రంతో దర్శన భాగ్యం కలిగించింది. 'అమృతవర్షిణి' – కె.వి.రమణగారి 'నాలుగు దిక్కులు' అమృతగుళికలే!

భర్తృహరిగారి సూక్తిముక్తావళిలో విద్య నిగూఢ గుప్తమైన ధనం, విశిష్ట దైవం, రాజ్యపూజ్యం – అలాంటి విద్య విలువ తెలుసుకోలేని వాడు వింతైన మృగం అనే విధంగా విద్యను నిర్లక్ష్యం చేసే నేటి విద్యార్థి లోకానికి కనువిప్పు కావాలి. గురుకులంలో చేరి విద్యాధ్యయనం చేస్తున్న వేద విద్యను కూడా గర్వంతో శ్వేతకేతువు తన ప్రవర్తనతో నిర్లక్ష్యం చేసి వృద్ధుడైన పేదవాడిని అవమానించడం తగదు.

నాలుగు దిక్కులు నాలుగు వేదాలకి మూలస్తంభాలు అనే విషయాన్ని శ్వేతకేతువు గురువు విశ్లేషించిన విధానం గురు స్థానానికే అగ్రతాంబూలంగా నిలిచింది. అజ్ఞానులను అంధకారం నుంచి తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే వారే గురువులు. అలాంటి గురువులకి అభినందనలు! (గురుబ్రహ్మ!).

రంగనాయకమ్మగారి 'ఇంటర్నెట్ పెళ్ళి చూపులు' బాగుంది.

'శతృ' శబ్దంలోని అక్షరదోషం సరిచేస్తే బాగుంటుంది. రసవత్తరమైన, రంజకమైన 'రచన'లో అక్షర దోషాలు దొర్లడం శోచనీయం. సాహితీ విదుషీమణులు పరిశీలించగలరు.

*(అది కేవలం అచ్చుపొరపాటు. బాధ్యత మాదే! గత సంచికలోనే సవరించడం జరిగింది. – సం॥)*

హాస్యపు కార్టూన్లు, కథలు, శీర్షికలు, సమీక్షలు, ఆహ్లాదకర కథలు, కథాపీఠం కథలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ధన్యవాదములు!

– ఆదూరి పద్మావతి (హైదరాబాదు)

సెప్టెంబరు సంచికలో డి. వెంకట్రామయ్యగారి 'పుట్టపర్తి అనుభవం' చదివాక రాస్తున్నాను. డా॥ భగవంతంగారి అల్లుడు డా॥ ప్రయాగ సూర్యనారాయణమూర్తి కాకినాడలో ప్రముఖ నేత్ర వైద్యులు. పేద రోగుల పాలిటి పెన్నిధి. కమ్యూనిష్టు పార్టీ సభ్యుడు. అకస్మాత్తుగా ఆయనకి 1964లో జబ్బుచేసి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడి, కోమాలో ఉన్నారు. ఆ సందర్భంలో, డా॥ భగవంతంగారు సాయిబాబా దగ్గరికి వెళ్లి, తన అల్లుడిని రక్షించమని కోరారట. బాబాగారు ఏ విధమైన హామీ ఇవ్వలేదుట. మానవతామూర్తి డా॥ సూర్యనారాయణమూర్తి అకాల మరణం పొందడం జరిగింది. తదనంతర కాలంలో డా॥ భగవంతంగారు బాబాతో విభేదించి వచ్చేసిన సంగతి అందరికీ తెలిసినదే!

డా॥ హనుమంతయ్య, వి.సి., కర్నాటక యూనివర్సిటీ బాబా వ్యతిరేకి. చాలా ఏళ్ల క్రితం ఇలా అన్నారు : 'ఫర్ సమ్ సైన్స్ ఇన్ ది లేబొరెటరీ అండ్ సూపర్‌స్టిషన్ ఇన్ హోమ్'

*(డా॥ సూర్యనారాయణమూర్తి మాకు దగ్గర బంధువు, ఆప్తుడు)*

– వి.వి.ఎల్.ఎన్. శాస్త్రి (కాకినాడ)



# అతడో ఆంధ్ర భోజా!

వసుంధర

శ్రీకృష్ణదేవరాయలు తెలుగు నేలనేలే కాలంలో ఓ గ్రామం దుర్భర క్షామపీడితమైంది.

గ్రామస్థుల ఇక్కట్లు తెలుసుకుందుకు స్వయంగా వెళ్లారు రాయలవారు. అప్పుడు జయకాముడనే కవి ఆయనకీ కింది కవితను వినిపించి :

*'ఆకసమందున తారలు మెరిసె– నల్లని మబ్బుల మాటది లేక*
*నల్ల రేగడికి మొలకలు లేవిక– బీటలు మాటగచినుకులు రాలక*
*నిండకున్నవి బావి, చెరువు– నిండుకున్నవి భావి, పరువు*
*అన్నదాతకే అన్నము కరువు– ప్రాణదాతకే ప్రాణము బరువు'*

"ప్రభూ! ఇక్కడి రైతుల దౌర్భాగ్యానికి మది చలించి నేను వ్రాసిన చిన్న కవిత ఇది. తమరు ప్రోత్సహిస్తే దీన్ని మహా కావ్యంగా మలచాలనుంది" అన్నాడు.

రాయలు వెంటనే, "నీ కవితలో దుర్భిక్షంపట్ల వేదన, ఆవేదన ఉంది. నీలో నీ కవితకి గుర్తింపు, ప్రతిఫలం – కోరే తపన ఉంది. రెంటికీ పొసగదు. ప్రజల బాగోగుల బాధ్యత ప్రభువుకి వదిలి – రాజధానికి రా. నీకు సకల సదుపాయాలతో విడిది ఏర్పాటు చేస్తాను. ఆహ్లాదకరమైన పద్య ప్రబంధ కావ్యరచన చెయి. కనకాభిషేకం చేయిస్తాను" అన్నాడు.

జయకాముడు రాజధానికి వెళ్లి ఏడాదిపాటు ప్రయత్నించి పద్యకావ్య రచనలో విఫలుడై రాయలవారితో, "తమరి ఆదేశాను సారం చిత్తశుద్ధితో ప్రయత్నించాను. పద్యకావ్య రచన నావల్ల కాలేదు. కావ్యం సామాన్యులకు అందుబాటులో ఉండాలన్న తపన అందుక్కారణం కావచ్చు. తమరు అనుమతిస్తే గద్య కావ్యసృష్టికి పక్షం రోజులు చాలు" అన్నాడు.

"ఐతే ఆ పని నీ గ్రామం వెళ్లి చేయి. నీ కావ్యం కోసం ఎదురు చూస్తుంటాను" అన్నాడు రాయలు.

కవి తన గ్రామానికి వెడితే–అక్కడ అంతా సుభిక్షంగా ఉంది. తర్వాత జయకాముడే కాదు – సామాజికస్పృహని నమ్మిన వారెవ్వరూ రాయలి కాలంలో కావ్యరచన చెయ్యలేకపోయారు.

✪ ✪ ✪

నా చేతిలోని కరపత్రంలో ఉన్నదీ కథ. దానికింద– "త్వరలో డా. గూగుల్ సారథ్యంలో – హైదరాబాదు నుంచి మా సంస్థ ప్రారంభించనున్న *'అహో ఆంధ్రభోజా!'* – పూర్తి పద్యసాహితి తెలుగు టీవీ ఛానెల్లో ఇలాంటి విశేషాలెన్నో ఎన్నెన్నో..." అని ఉంది.

వచన కవితల్ని అభిమానించే జర్నలిస్టుని. నాకీ కరపత్రం నచ్చలేదు. వెంటనే డా. గూగుల్‌తో ఇంటర్వ్యూ కోరాను. ఆయన ఒప్పుకున్నాడు. గట్టిగా ప్రిపేరై వెళ్లి ఘాటుగా ఇంటర్వ్యూ చేసి – ఆ విడియో ఎడిటింగూ, రీ మిక్సింగూ అయ్యాక – ఒక్కణ్ణీ మోనిటర్లో శ్రద్ధగా చూస్తున్నాను.

✪ ✪ ✪

ముందుగా వీక్షకులకి చేతులు జోడిస్తూ నేను –

"భారతీయులకు గర్వకారణంగా, తెలుగు భాషకు వరప్రసాదంగా – జాతినేలిన మహనీయుల్లో అగ్రగణ్యుడు శ్రీకృష్ణదేవ రాయలు. ఆయన పట్టాభిషిక్తుడై 500 సంవత్సరాలు గడిచిన సందర్భంలో ఆయన్ను సంస్మరిస్తూ త్వరలో హైదరాబాదు నుంచి

(మిగతా భాగం పత్రికలో చదవండి)



కథాపీఠం

# ఓ ప్రేమకథ

ప్రేమ సందేశానికి మేఘదూతని ఎన్నుకున్నాడు కాళిదాసు. అప్పట్నించీ మేఘాలు ప్రేమగా పలకరించడమే కాదు, ప్రేమను పరిమళిస్తూనూ ఉన్నాయి.
– వసుంధర

మబ్బులంటే నా కెంతో ఇష్టం.

అరుణారుణిమ వర్ణాలని ప్రాతఃకాలంలోనూ, సంధ్యాసమయంలోనూ సూర్యునిలో పరికించి పులకరించేవాళ్లు కొందరయితే, ఆ సమయాల్లో మబ్బులు విసిరిన వలలో చిక్కుకుని వాటి విన్యాసాలనీ, విలాసాలనీ తనివితీరా వీక్షించేవాణ్ణి నేను. సూర్యోదయాలకి ముందు అవి సూర్యుని రాకని తెలిపే వందిమాగధుల్లాగానూ, అస్తమయాల తరువాత రోజంతా అతను చూపిన ప్రతిభాపాటవాలకి మురిసిపోయి చప్పట్లు కొడుతున్న ప్రేక్షకుల్లాగానూ ఉన్నాయని ఒకరోజు అనుకుంటానా, మరునాడు అవి తమ అందాలను ఎరవేసి అతణ్ణి తమ వెంట లాక్కొచ్చి, తరువాత మాయమైపోయి మళ్లీ అస్తమయ సమయానికి తాము అతని వెనుకే నడుస్తున్నామన్న విషయాన్ని అతనికి తెలియజెయ్యవద్దని నాకు కనుగొట్టి చెబుతూ వెంట నడిచే రమణీలలామల్లాగా కనిపిస్తాయి. అవి అలా నాకు కన్నుగొడుతున్నప్పుడు వెనక్కి తిరిగి చూసిన సూర్యుడు మోహాన్ని ఎరగా చేసుకుని, గిరుక్కున మొహం తిప్పేసుకుని, మరునాడు పొద్దున్న దాకా అలానే ఉంచుకుంటాడు – మళ్లీ మబ్బుల దర్శనమయేదాకా. కాసేపట్లోనే వాటి మంత్రాలకి చల్లారిపోయి రోజంతా తెల్లగానే ఉంటాడు.

నాలుగేళ్ల పాప వేసిన రంగుల కళాఖండంలా మబ్బులు నిలబడ్డాయని ఒకసారి సూర్యోదయం సమయంలో అనుకుంటానా, ఆమధ్య చూసిన అర్ధచంద్రాకారపు సముద్రతీరాన్ని ఇసుకతో, సముద్రంతో, ఒడ్డుకు దూరమయ్యే కొద్దీ మారే నీళ్ల రంగుతో, ఆఖరికి ఆ నీటి చివరన మీద వాలిపోయే ఆకాశంతో సహా తెచ్చి నా కళ్ల ముందు ఆకాశంలో నిలబెడతాయి. ఒక్కోసారి మబ్బులులేని సూర్యోదయం, ఏదో పని మధ్యలో ఉండడంవల్ల అమ్మ అడ్డం రాకపోవడం వల్ల భయం కల్గించే నాన్న కోపంలా కనిపిస్తుంది. మరోసారి, తడిచేతిని చీరె కొంగుకు తుడుచుకుంటూ బామ్మ అడ్డంవచ్చి నాన్నని గదిమినప్పుడు, తలుపు వెనక దాక్కుని దాని సందులోంచి చూస్తున్న పిల్లాడికి, ఆ మంత్రానికి చల్లబడిపోతూ కనిపించే నాన్న మొహంలోని నారింజ రంగుని ఆ మబ్బులు పులుముకున్నట్టు కనిపిస్తాయి. అప్పుడప్పుడూ మాత్రం సూర్యుడు పెట్టిన ముద్దుకి వేడెక్కిన సిగ్గు రంగుని అవి పదర్శిస్తాయి.

ఒక్కోసారి ఆకాశాన్ని సముద్రంగా మార్చేసి, ఉదయించడానికి బద్ధకిస్తున్న సూర్యుణ్ణి, అతని కిరణాలని పట్టుకుని బయటకు లాక్కొస్తున్న అలల్లాగా అవి దర్శనమిస్తాయి. వేరొకసారి అప్పుడే వెళ్లిపోవద్దనిచీకటి అతణ్ణి తన కౌగిలిలో బంధించి ఉంచాలని చేసే చివరి విఫల పయత్నాలకి అవి రూపాన్నిస్తూ శిథిలమవుతున్న తాటాకు తడికల్లాగా అతనికి అడ్డం వస్తాయి. ఇంకొకసారి, వస్తున్నాడొస్తున్నాడోయ్ అంటూ అతని కాంతి కిరణాలని విశ్వమంతా వెదజల్లాలనే తపనతో అయిదారు గొట్టాలలో పెట్టి వదిలిన చంద్రుని పరిమాణమున్న తారాజువ్వలు వెళ్లిన బాటగా రూపాంతరం చెందుతాయి.

ఇంద్రధనుస్సులో కనిపించని బంగారు వెండి వర్ణాలు వాటికెక్కణ్ణించి వచ్చెయ్యో చెప్పమన్నా అవి చెప్పవు. పైగా, ఉన్నవాటినే నువ్వు సరిగ్గా చూశావా అని గేలి చేస్తాయి. తెలుపు, నలుపు, ఎరుపు, కెంజాయ, పసుపు, బంగారం, వెండి రంగులతో మాత్రమే వాటిని గుర్తుపెట్టుకుంటూ నీలం మబ్బుల్లేని ఆకాశపు రంగు మాత్రమేనని భ్రమసే నాలాంటి వాడికి కొన్ని వేల నీల వర్ణాల సమాహారంతో – బంగారం, వెండిలని కలిపిన వాటితో సహా – మానవుడి ఛాయలేని చెట్టూపుట్ట, కొండాకోనలతో సూర్యాస్తమయం అయిన తరువాత ప్రశాంతంగా వున్న సముద్రతీరాన్ని కళ్ల ముందుంచుతాయి.

ఇప్పటిదాకా నేను ఆకుపచ్చరంగు మబ్బు గూర్చిచెప్పలేదేమని మీరు అనుకుంటున్నారు గదూ? దాన్నిగూర్చి చెప్పాలంటే ఒక కథ చెప్పాలి. ఈ కథకీ ఆ రంగుగల మబ్బుకీగల సంబంధం ఏమిటో తెలుసుకోవాలంటే కథ చివరిదాకా ఆగాల్సిందే! ఈలోగా ఆ రంగుగల మబ్బుని మీరు చూశారేమో గుర్తుకు తెచ్చుకోండి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

తాడికొండ కె. శివకుమార శర్మ

కథాపీఠం

# ప్రొఫెసర్ మూర్తి

*జీవాధారమైన సూర్య తేజాన్నుంచి జీవులకు*
*రక్షణ కల్పిస్తుంది ఓజోన్ పొర.*
*జ్ఞానతేజస్సులో సూర్యుడికి తీసిపోని*
*అలాంటి పొర అవసరం!*

– వసుంధర

**నా** పేరు రాహుల్. 'రాహుల్ గ్రేట్ అని అందరూ చెప్పుకోవాలనేది' నా ధ్యేయం. ఏదో ఒక ప్రత్యేకత చూపి, అందరు నా గురించి గొప్పగా మాట్లాడుకునేటట్లు చేయడం కోసం, ఎంత కష్టమైన పని లేదా నష్టమైన పని చెయ్యడానికైనా నేను సిద్ధమే!

ప్రస్తుతం నేను ఐ. ఐ. టి. చెన్నైలో, సివిల్ ఇంజినీరింగులో, ఎం.టెక్. కోర్సు పూర్తిచేసే దశలో ఉన్నాను.

చిన్నప్పటినుండి కూడా, నాకు గెలుపు అంటే చాలా ఇష్టం. అపజయమంటే పరమ అసహ్యం. అమితమైన కోపం నాకింకొక ఆభరణం. అందుకే నాకు మిత్రులు లేరు. మిత్రులు కావాలని నేనెపుడు అనుకోలేదు. నా స్టయిలే డిఫరెంట్.

స్వతహాగా నేను స్టేట్ ర్యాంకు స్టూడెంట్‌ని. టెన్త్ క్లాసులో మూడవ ర్యాంకు, ఇంటరులో రెండవ ర్యాంకు మరియు ఎమ్ సెట్లో మొదటి ర్యాంకును సాధించాను.

టెన్తు క్లాసు ఫలితాలు వచ్చినప్పుడు, నేను తప్ప మిగతా ర్యాంకుల స్టూడెంట్స్ అందరూ, ఇంటర్వ్యూలివ్వడానికి టీ.వీ. స్టేషనులకు పరిగెత్తారు. మా ఇంట్లో కూడా సంబరపడిపోతూ, నా ర్యాంకు గురించి ఫోనుల్లో తెగ మాట్లాడేసుకుంటున్నారు. దానితోపాటు నన్ను టీవీలో చూడాలని చాలా ఆశపడ్డారు. అయితే నేను ఎటువంటి ఉత్సాహం చూపించక, వెళ్ళి హాయిగా పడుకున్నాను.

పలు ఛానళ్ళ వాళ్ళు, టీ.వీ. స్టేషనుకి రమ్మని ఫోను చేశారు. నేను రానని చెప్పాను. చివరికి కొన్ని ఛానళ్ళ వాళ్ళు, పేపరు వాళ్ళు ఇంటికొచ్చి, ఇంటర్వ్యూ తీసుకుంటామన్నారు. అసహనంగా రెండు రోజుల తరువాత రమ్మని చెప్పాను. నాన్నగారు 'ఏమిటిరా నీ పొగరని' గట్టిగా అరిచారు.

రెండు రోజుల తరువాత టీవీ వాళ్ళు, పేపరు వాళ్ళు ఇంటికొచ్చారు. 'రోజుకి ఎన్ని గంటలు చదువుతావని, భావి విద్యార్థులకు నీవిచ్చే సందేశమే'మని రొటీనుగా అడిగే ప్రశ్నలడిగారు.

అన్నిటికి నిర్లక్ష్యగా సమాధానమిచ్చాను.

'మూడవ ర్యాంకు వచ్చినందుకు ఎలా ఫీలవుతున్నా'వని అడిగారు. 'మొదటి ర్యాంకు రానందుకు చాలా బాధపడుతున్నా'నని చెప్పాను. 'ఫ్యూచరులో ఏమి చెయ్యాలను కుంటున్నా'వని అడిగారు. 'ఇంటరు చదవాలనుకుంటున్నా'నని చెప్పాను. 'అదిసరే, ఇంటరయిన తరువాత ఏమి చెయ్యాలనుకుంటున్నా' వని అడిగారు. 'అది ఇంటరయిన తరువాత ఆలోచిస్తా'నని చెప్పాను. దానితో ఎక్కువ ప్రశ్నలు లేకుండానే ఇంటర్వ్యూ ముగిసింది.

నాన్నగారు 'ఎందుకురా నీకంత గర్వ'మని అరిచారు.

అలాంటివేవీ నన్ను స్పందింపజేయవు.

మరుసటి రోజు టీవీలో, పేపరులో, 'నాకు చాలా తలబిరుసని, వినయం మర్యాదలు తెలియ'వని ఘాటుగా వారి ప్రతాపం చూపించారు. నిజానికి నాక్కావలసినదదే. నేను అనుకున్న పాపులారిటీ సంపాదించాను. ముందే అందరి విద్యార్థులతోపాటు ఇంటర్వ్యూ ఇచ్చి వుంటే, ఈ మూడోవాణ్ణి ఎవరూ పట్టించుకోరు. అందుకే ఇలా చేశాను.

అలాగే ఇంటరయిన తరువాత, నాన్నగారు ఐ.ఐ.టి. ఎంట్రెన్స్ వ్రాయమన్నారు. రాయనన్నాను. ఎంసెట్‌లో మొదటి ర్యాంకు వచ్చినందున నేను కంప్యూటరు సైన్సు చదువుతానని అందరు అనుకున్నారు. కాని రాహుల్ ప్లాను వేరే! అందరిలాగా గొర్రెదాటుగ కంప్యూటరు సైన్సులో చేరడం నాకిష్టం లేదు. అందుకే వెరైటీ కోసం సివిల్ ఇంజినీరింగులో చేరి సంచలనం సృష్టించాను. ప్రతిభ ఉండి కూడా విచిత్రంగా ప్రవర్తించి, జీవితాన్ని పాడుచేసుకుంటున్నానని అమ్మా, నాన్నా బెంగపడేవారు. ఐతే ప్రజలు నా గురించి కథలుగా మాట్లాడుకోవటం విని నాకు చాలా ఆనందమేసేది.

తరువాత ఇంజినీరింగులో గోల్డ్ మెడలు, ఎమ్‌టెక్ ఎంట్రెన్సులో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించాను. నాన్నగారు అమెరికా వెళ్ళమంటే, వెళ్ళనని చెప్పాను. పోనీ ఎమ్‌టెక్‌లోనైనా కంప్యూటరు సైన్సుగాని, స్ట్రక్చరల్ ఇంజినీరింగులోగాని చేరమన్నారు. కానీ నేను ఐఐటి చెన్నైలో, సాయిల్ అండ్ ఫౌండేషను ఇంజినీరింగులో చేరాను. ఎంత గొప్ప స్ట్రక్చరుకయినా పునాది (ఫౌండేషను) చాలా ముఖ్యం. అందువలన నాకీ సబ్జెక్ట్ చాలా ఇష్టమని నాన్నతో వాదించాను.

అయితే ఐ.ఐ.టి. జీవితం నాలో చాలా మార్పు తెచ్చింది.

బి.టెక్.తో పోలిస్తే ఎమ్.టెక్.లో వర్క్‌లోడు తక్కువుంటుంది. మొత్తం కోర్సు పదునెనిమిది నెలలు. మొదటి పన్నెండు నెలలు

కృష్ణ అక్కులు

కొన్ని కోర్సులు చేసి, చివరి ఆరు నెలలు ఏదో ఒక టాపిక్ పైన థీసిస్ వ్రాస్తే కోర్సయిపోతుంది. అందుకే ఎం.టెక్.లో అందరు జాలీగా గడుపుతారు.

అయితే నా ఆలోచనలు మరోలా ఉన్నాయి.

ఎమ్‌టెక్ అయ్యేలోపల ఒక గొప్ప ఫౌండేషను డిజైన్ చేసి, మంచి పేరు తెచ్చుకోవాలను కున్నాను. అందుకోసమై, ప్రపంచ వ్యాప్తంగా గొప్ప పేరు గడించిన ప్రొఫెసరు శాంతమూర్తిగారిని కలిసి నా కోరిక తెలియజేశాను.

అందుకు ప్రొఫెసరు, 'పి. హెచ్.డి. స్టూడెంట్స్ అయితే మంచి వర్కు చెయ్యడానికి వీలవుతుంది. ఎంటెక్ కోర్సు వ్యవధి తక్కువ. కావున గొప్ప వర్కు చేయడం కుదర'దన్నాడు.

నేను ఫస్టు సెమిస్టరులో ఉన్నప్పుడే, సదరన్ రైల్వే ఇంజినీర్లు ఒక డిజైను విషయమై, ఐ.ఐ.టి.కి వచ్చి మా ప్రొఫెసర్లతో చర్చించారు. విషయమేమిటంటే తమిళనాడులో రెండు ప్రధాన నగరాల మధ్య దూరం ఇరవై కిలోమిటర్లే! అయితే మధ్యలో సముద్ర తీరం వలన, బురద ప్రాంతం ఎక్కువ ఉండడంవల్ల, ప్రస్తుతం ట్రెయిన్ సముద్ర ప్రాంతం చుట్టుకుని వెళ్ళుతూ ఉంది. దానివలన రెండు నగరాల మధ్య దూరం ఎనభై కిలోమీటర్లకు పెరిగింది. అందువలన ఈ బురద ప్రాంతంలో, రైల్వే ట్రాక్ నిర్మించినట్లయితే దూరం తగ్గి, మూడు గంటల ప్రయాణం నలభై నిముషాలకే తగ్గించవీలవుతుందని తెలిపారు. అందుకు ప్రొఫెసర్లు, చక్కని డిజైను చేసి ఇవ్వవలసినదిగా రైల్వే ఇంజినీర్లకు విన్నవించారు. అయితే ఎందుకనో, ఏ ఒక్క ప్రొఫెసరు కూడ, ఈ రైల్వే ప్రాజెక్టు పైన ఆసక్తి చూపించలేదు.

నాకు మాత్రం ఆ బురద (మార్ష్‌లాండు) ప్రాంతంలో, రైల్వే ట్రాకు కొరకు, మంచి ఫౌండేషన్ డిజైను చెయ్యాలనిపించింది. ఆ విషయం ప్రొఫెసరు శాంతమూర్తిగారితో చెప్పాను. అందుకు మూర్తిగారు, 'రాహుల్! ఆ ప్రాంతంలో మట్టి (సాయిల్) చాలా లూజుగా ఉంటుంది. ఫౌండేషన్ డిజైను చేయడం చాలా కష్టం. పైగా ప్రతి మైలుకి, కనీసం ఐదుచోట్ల మట్టి తెచ్చి పరీక్ష చెయ్యాలి. అంటే ఇరవై మైళ్ళ దూరానికి దాదాపు వందకు పైగా మట్టి శ్యాంపుల్స్ టెస్ట్ చెయ్యాలి. అయితే చాలాచోట్ల ఆ బురదలో ఊబిలాగా ఉండి, మనం దిగపడిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల మట్టి శ్యాంపుల్సు తీసుకురావడం, చాలా ప్రాణాపాయంతో కూడిన పని. ఒకవేళ మనం అంత రిస్కుతీసుకొని డిజైన్ చేసినా, రైల్వే వాళ్ళు, బడ్జట్టు తక్కువవుందని మనకేదో ముష్టి పడేస్తారు. అందువలన మనకు శ్రమ తప్ప ప్రయోజనమేమివుండ'దన్నారు.

అయితే నేను, 'సార్ ఇది ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టు. కావున మనం కష్టపడితే దేశానికి మంచిది కదా! మీరు నన్ను గైడు చేస్తానంటే, నేను ఈ ప్రాజెక్ట్ ప్రారంభిస్తా'నన్నాను. ఇంకా 'రిస్కు లేకుండా రివార్డులు రావు కదా' అని ప్రాధేయపడ్డాను.

'రాహుల్ నీ ఉత్సాహం నాకు తెలుసు. నిజం చెప్పాలంటే ఈ ప్రాజెక్ట్ ప్రాక్టికలుగా ఇంపాజిబుల్. ఎందుకంటే మైలు మైలుకి బంకమట్టి మరియు ఇసుక శాతం మారుతూ ఉంటుంది. కావున ఫౌండేషను కూడా మైలు మైలుకు మారే అవకాశముంది. మనం ఎంత ప్రయత్నించినా కూడా డిజైన్ మొత్తం పూర్తిచేయడానికి, దాదాపు మూడు సంవత్సరాలు పడుతుంది. మరి నీ ఎం.టెక్. ప్రాజెక్టేమో ఆరు నెలలలో పూర్తి చెయ్యాలి. కాబట్టి ఆ ప్రయత్నం మానుకో' అన్నారు.

కష్టమైన పనిచేయడమే కదా రాహుల్ కిష్టం. అందుకే మూర్తి గారితో, 'అది ఎంత కష్టమైనా పర్వాలేదు. నేను చేస్తాను సార్. మీరు నాకు అండగా ఉండండి చాలు' అన్నాను. ప్రొఫెసరుగారు అయిష్టంగానే 'సరే' అన్నారు. 'వీడేదో ఎగురుతున్నాడు. రెండు వారాల తరువాత వాడే వచ్చి, నేనీ ప్రాజెక్ట్ చెయ్యలేనని చెబుతా' నని ప్రొఫెసరుగారి అభిప్రాయం.

కాని నేను ప్రాజెక్టును చాలా సీరియస్‌గా తీసుకున్నాను.

రైల్వే అధికారుల దగ్గరకెళ్ళి ఆ ప్రాంతం డ్రాయింగ్స్ అడిగాను. వారు నన్ను చూసి, 'మీ ప్రొఫెసర్లకే ధైర్యం లేదు, నువ్వేమి చేస్తా'వని హేళనగా నవ్వారు. చివరికి ప్రొఫెసరుగారి ద్వారా ఫోను చేయిస్తే అప్పుడు డ్రాయింగ్సు ఇచ్చారు.

రైల్వే ట్రాకు నిర్మించాల్సిన ప్రాంతం, చెన్నైకి 300 కి.మీ.ల దూరంలో ఉంటుంది. నేను ఒక శుక్రవారం రాత్రి బయలుదేరి శనివారం ఆ ప్రాంతం కెళ్ళి చూశాను. ప్రొఫెసరు చెప్పినట్లు ఆ తీరప్రాంతంలో తక్కువ శాతం బంక మట్టి, ఎక్కువ శాతం ఇసుక ఉండడం వలన, ఆ ప్రాంతమంతా ఊబిలాగా ఉన్నట్లు అనిపించింది. అటువంటి చోట సాయిల్ శ్యాంపుల్స్ కలెక్టు చెయ్యడం చాలా సాహసంతో కూడుకున్న పని. ఎందుకంటే ఎక్కడ ఊబి వుందో తెలియదు. ఒక కి.మీ. దూరానికి పది సాయిల్ శ్యాంపుల్స్ చొప్పున, 20 కి.మీ.లకు కలెక్ట్ చెయ్యడ మంటే మాటలు కాదు. అందుకేనేమో ఏ ప్రొఫెసరు కూడా ఇక్కడ ట్రాక్ డిజైనుకు సాహసించలేదు.

ఇదంతా చూసిన తరువాత, మొదట నేనేమీ చెయ్యలేనేమో అని భయమేసింది. అయితే ఏదో ఒకటి సాధించాలనే తపన నన్ను ఉత్సాహపరిచింది. మట్టి శ్యాంపుల్స్ తెచ్చి, తక్కిన వార మంతా ల్యాబులో పరీక్షలు జరిపేవాణ్ణి.

ఇలా దాదాపు నాలుగైదు నెలలో, ఇరవై కి.మీ. దూరం తిరిగి, మట్టిని తెచ్చి పరీక్షలు జరిపాను.

ఆ సమయంలో ఒక్కసారి కూడా ఇంటికి వెళ్ళలేదు. ఆ బురద ప్రాంతంలో సెల్ ఫోను సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఇంటికి ఫోను చేయలేక పోయేవాణ్ణి. అందువలన నేను ఆ ప్రాంతం వెళ్ళిన సమయంలో, అమ్మా నాన్నా కంగారుపడి, చెన్నై వచ్చి ప్రొఫెసర్‌గారిని కలిసి వెళ్ళారని తెలిసింది.

డిజైను విషయంలో మట్టి శ్యాంపుల్స్ తీసుకురావడం, టెస్ట్ చేయడం ఒక ఎత్తయితే, టెస్టుల ఫలితాలను విశ్లేషించి, ఆ ప్రాంతంలో సరిఅయిన ఫౌండేషను డిజైన్ చేయడం ఇంకొక ఎత్తు.

ల్యాబు రిజల్ట్సు పరిశీలించిన తరువాత, అక్కడ ట్రాకు నిర్మిం

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# ఆహ్లాదకరం కథ!




చిత్రకారుడు :
బాపు
(1962)

*'ఏడుకొండలవాడా! వెంకటరమణా గోవిందా! గోవిందా!'* అనుకుంటూ తిన్నగా తిరుపతి చేరి ఏకాఎకిని ఆ ఊళ్ళోనే ఉంటున్న మా సోందేవమ్మత్తగారింటి కెళ్ళాను.

బొత్తిగా తలమాసినవాడిలా ఉన్న నన్ను చూసి, 'పరీక్ష క్షవరం కాకుండా కాపాడినందుకు స్వామి సమక్షంలో నున్నగా (అంటే దూరపు కొండలా) క్షవరం చేయించుకోవడానికి వచ్చి ఉంటాడు' అనుకున్నారు మా సోందేవమ్మత్తా అండ్ ఫామిలీ.

కక్కు వచ్చినా, కల్యాణం వచ్చినా ఆగదన్నారు పెద్దలు. క్షవర కళ్యాణం విషయం కూడా అంతేనేమో! 'కళ్యాణ కట్ట' నేను వెళ్ళేసరికి చాలా హడావుడిగా ఉంది.

భక్తులంతా వరుసగా కూర్చుని 'గుండ్లు' చేయించుకుం టూంటే చూడముచ్చట వేసింది నా మట్టుకు నాకు.

గడ్డం, మీసాలతో బూచాళ్ళల్లా వచ్చిన వాళ్ళందరూ 'సాన పట్టిన వజ్రాల్లాటి' గుళ్ళతో మెరుస్తూ వెళ్ళిపోతున్నారు.

'ఆహా!' అని ఆనందతన్మయుణ్ణి అవుదామనుకునే లోపులో, "ఏంది స్వామీ! అలా దిక్కులు చూస్తూ వుండావ్?" అని నన్ను లాక్కెళ్ళి బలవంతాన కూర్చోపెట్టి గుండు గీసెయ్యడం మొదలు పెట్టాడు బీజాపూర్ సుల్తానులా ఉన్న ఒకానొక *'మంగలి మంత్రి'.*

నాకు చెడ్డ సిగ్గేసింది గుండు గీయించుకుంటుంటే. తాళి కట్టించుకునే పెళ్ళికూతురిలా సిగ్గుతో తలొంచేసుకున్నాను.

(అసలు ఆ మాటకొస్తే ఈ రోజుల్లో పెళ్ళికూతుళ్ళు కూడా నాలా వంచుకోరు. అయినా మహా మహా వాళ్ళే మంగలి ముందు తల వంచాలిగా అని సరిపెట్టుకున్నా!)

గుండు గీయడానికి అట్టేసేపు పట్టకపోయినా ఆ కాస్సేపే నిశ్శబ్దంగా కూర్చోలేక, "నువ్వు రోజుకి ఎన్ని గుళ్లు గీస్తావూ?" – తల వంచుకునే అడిగాను.

"ఎంత లేదన్నా మామూలు రోజుల్లో రెండు మూడు డజన్లు గీస్తాను"

"ఏమిటి? దీనికి మామూలు రోజులూ – ప్రత్యేక రోజులూ ఉంటాయేమిటి?"

"ఉంటాయండి. పరీక్ష రిజల్ట్సు వచ్చే రోజులు చూడాలి.... ఇసుక వేస్తే రాలరు జనం. తండోపతండాలు కదండీ...."

ఇంకా ఏదో అడుగుతుంటే, "పూర్తయ్యింది" అన్నాడు.

చెయ్యి అనుకోకుండా నెత్తి మీదకు వెళ్ళింది.....

'సొగసైన క్రాపు పోయిం'దని తెలుసుకోవడానికి క్షణంలో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




# బీనాదేవీయం

ఎప్పటి నుంచో నాకు ఓ తీరని కోరిక...
ఓ అయిదు తరాల నవల రాయాలి...
ఓ మాగ్నమ్ ఓపస్!
బుచ్చిబాబుగారి
'చివరకు మిగిలేది' లాగా...
రావి శాస్త్రిగారి
'రత్తాలు - రాంబాబు' లాగా...
ఎలా ప్రారంభించాలి?
అన్ని తరాలు ఎలా ఊహించాలి?
ఆ అయిదు తరాలు మేమే
ఎందుక్కా కూడదూ!
ఊహా, కల్పన అవసరం లేదు.

మా అమ్మమ్మ మొదలు, మా మనవల
వరకూ అన్నీ తెలిసిన జీవితాలే!
మేము పెరిగిన వాతావరణం, ఉమ్మడి
కుటుంబాలు, ఆప్యాయతలు, విలువలు
ఇప్పుడు ఎలా ఏట్లో కలిసిపోయేయో,
డబ్బు మనిషిని ఎలా విషంగా
మార్చేసిందో ఈ తరానికి చెప్పాలి.
అవసరం కూడా!

అదే..... **బీనాదేవీయం!**

దీన్ని ఆటోబయోగ్రఫీ అనాలా???

— బీనాదేవి

త్వరలో ప్రారంభం!

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.